ఊరూరా బోనాల సందడి

ఖమ్మం వ్యవసాయం : బోనాలతో గంగమ్మ ఆలయానికి వస్తున్న మహిళలు

ముదిగొండ: వీవీకే పురంలో బోనమెత్తిన మహిళలు

తిరుమలాయపాలెం: ముత్యాలమ్మకు బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న గ్రామస్తులు

ఖమ్మం రూరల్ : చింతపల్లి గ్రామంలో బోనం ఎత్తుకొని వస్తున్న మహిళలు

రఘునాథపాలెం : ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పిస్తున్న భక్తులు

చింతకాని: లచ్చగూడెంలో..

ముత్యాలమ్మ ఆలయం వద్ద యువకుల సందడి


ఎర్రుపాలెం: ఊరేగింపుగా బోనాలు తీసుకొస్తున్న మహిళలు

ఖమ్మం వ్యవసాయం : బోనంతో వస్తున్న కార్పొరేటర్ వైష్ణవి, మహిళలు

ఖమ్మం/ ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 25 : ప్రతి ఏడాదిలాగే మున్నేటి నది ఒడ్డున ఉన్న గంగామాతకు గంగపుత్రులు బోనమెత్తారు. శ్రావణమాసం మూడో ఆదివారం గంగపుత్రుల సంఘం జూబ్లీపుర, సారధినగర్ వారి ఆధ్వర్యంలో మహిళలు భారీసంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మేళతాళాలు, డప్పుచప్పులు, పోతురాజుల విన్యాసాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వీధివీధినా తిరుగుతూ వెళ్లి

అమ్మవారికి బోనాలు సమర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్నకృష్ణ, వంగాల వెంకట్ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ భక్తులందరూ అమ్మవారికి మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి, సంఘ కార్యదర్శి కన్నం రమేష్, నాయకులు చేతి కృష్ణ, గోధుమల శ్రీనివాసరావు, సోమనబోయిన కుమారస్వామి, అంబటి రఘుబాబు, వడ్డెబోయిన భిక్షపతి, పిల్లి ఐలేష్, చేతి శ్రీనివాస్, బయన్న, నరసింహస్వామి, ఆనంద్, నవీన్, బలరాం, శంకర్, రవి, వీరాస్వామి, చిరంజీవి, సతీష్, రాజు, సందీప్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లికి బోనాలు..

రఘునాథపాలెం, ఆగస్టు 25 : ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల్లో శ్రామణ మాసం బోనాల సందడి ఆదివారం సంబురంగా జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ముత్యాలమ్మ జాతర పండుగను జరుపుకున్నారు. ఇంటింటికీ మామిడి తోరణాలను కట్టి అందంగా అలంకరించుకున్నారు. గ్రామాల్లో ప్రజలంతా కలిసి ఒకేసారి ముత్యాలమ్మ పండుగను నిర్వహించడంతో సందడి కనిపించింది. మహిళలు ఉదయాన్నే ఇళ్లల్లో ప్రత్యేక పూజలు చేసి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యాన్ని వండి బోనం తలపై పెట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బయలెల్లారు. గ్రామాల్లోని బొడ్రాయికి నీళ్లు పోసి పూజలు చేశారు. ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

లచ్చగూడెంలో బోనాలు

చింతకాని, ఆగస్టు 25: మండలంలోని లచ్చగూడెం గ్రామంలో గ్రామ దేవతలైన బోడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి భక్తులు పూజలు చేసి బోనాలు సమర్పించారు. మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి సామూహిక బోనాలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, సొసైటీ డైరెక్టర్ తాతా ప్రసాద్, మాజీసర్పంచ్ గురజాల ఝాన్సీ, నాయకులు గురజాల కృష్ణ, కొప్పుల గోవిందరావు, సైదేశ్వరరావు, గోడుగు రమేశ్, భక్తులు, పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, ఆగస్టు 25: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని పల్లెల్లో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. డప్పువాయిద్యాలు, డీజే, పోతురాజుల విన్యాసాలతో పల్లెలు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు బోనమెత్తి ఊరి శివార్లోని గ్రామ దేవతల వరకూ వెళ్లి బోనాలు సమర్పించి అమ్మలకు మొక్కులు చెల్లించారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, ఆగస్టు 25: తిరుమలాయపాలెంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు జరుపుకున్నారు. మహిళలు డప్పువాయిద్యాలతో బోనాలు తీసుకెళ్లి ముత్యాలమ్మ తల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు.

జమలాపురంలో..

ఎర్రుపాలెం, ఆగస్టు 25: మండలంలోని జమలాపురం గ్రామంలో గ్రామస్తులు ముత్యాలమ్మ గ్రామదేవతకు ఆదివారం బోనాలు సమర్పించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ఇళ్ల నుంచి బోనాలు ఎత్తుకొని మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు, మూల్పూరి శ్రీనివాసరావు, ఎల్వీ నారాయణరెడ్డి, వేమిరెడ్డి అంకిరెడ్డి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, సుకవాసి రమేష్, అంకసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బహుజనుల ఆరాధ్యదైవం పాపన్నగౌడ్


మాట్లాడుతున్న కుక్క శ్రీనివాస్‌గౌడ్

పెనుబల్లి, ఆగస్టు 25: బహుజనుల రాజ్యాధికారం కోసం ఎన్నో ఏళ్లు పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కుక్క శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లపెంటలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని స్థానికులు పరస సాయి మాతృమూర్తి అరుణ ఏర్పాటు చేయగా విగ్రహాన్ని శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించి మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా పాపన్నగౌడ్ పోరాడారని, ఆయన ఆశలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిటీ బాధ్యులు పరస సుబ్బయ్య, బండి రాఘవరావు, కాటంనేని శ్రీనివాస్, పానగల శ్రీనివాసరావు, కాటినేని నాగేశ్వరరావు, నర్సింహారావు, పరస నాగేశ్వరరావు, వెంకటనారాయణ, గాయం తిరుపతిరావు, తడకమల చిరంజీవి, మండల విటల్, శ్రీను, వేముల సురేష్, మాజీసర్పంచ్ స్వరపారెడ్డి, కిరణ్‌రెడ్డి, కొత్తగుండ్ల అప్పారావు, కాక సీతరాములు, నరకాల నరుకు తారెడ్డి, గువ్వల వెంకటరెడ్డి, సోరపరెడ్డి నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

మంత్రుల ప్రకటనలతో రైతుల్లో గందరగోళం

మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

కారేపల్లి, ఆగస్టు 25: రుణమాఫీపై మంత్రులు రోజుకొక ప్రకటన చేయటం వల్ల రైతులు గందరగోళానికి గురవుతున్నారని సీపీఎం రైతు సంఘం నాయకులు వజ్జా రామారావు అన్నారు. ఆదివారం కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు లోపు రూ.2లక్షల లోపు ఉన్న రుణాలన్నీ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు 40శాతం మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. ఇంత వరకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వలేదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు బానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య పాల్గొన్నారు.

ఐకమత్యానికి చిహ్నం వనభోజనాలు

వనంలో వెంకటసాయికాలనీ వాసులు

కారేపల్లి, ఆగస్టు 25: పెద్దలు సాంప్రదాయంగా పెట్టిన వనభోజనాలు ఐకమత్యానికి చిహ్నంగా నిలుస్తాయని ఆదివాసీ గిరిజన నాయకుడు ఈసం భాస్కర్ అన్నారు. కారేపల్లిలోని వెంకటసాయికాలనీకి చెందిన ఆదివాసీ గిరిజనులు ఆదివారం వనభోజనాలకు వెళ్లారు. చిన్నా పెద్దా తరతమ్యం లేకుండా ఆటపాటలతో సరదాగా గడిపారు. అనంతరం వనదేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లించి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు ధనసరి సమ్మయ్య, పూనెం శివరాం, రామారావు, భరత్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమాదేవి, రోహిత, ఉష, ఈశ్వరీ, అన్నపూర్ణ, లక్ష్మి, రమణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐగా సత్యనారాయణ

మామిళ్లగూడెం, ఆగస్టు 25: మల్టీజోన్-1 పరిధిలో పలువురు సీఐల బదిలీతోపాటు వెయిటింగ్‌లో ఉన్నవారికి పోస్టింగ్‌లు కేటాయిస్తూ మల్టీజోన్-1 ఐజీపీ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎస్-2లో విధులు నిర్వహిస్తున్న బెల్లం సత్యనారాయణ ఖమ్మం ట్రాఫిక్ సీఐగా బదిలీ అయ్యారు.

కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో కానిస్టేబుళ్లు

వివిధ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 2002 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఆదివారం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. విధి నిర్వహణలో ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 20 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. ఆత్మీయంగా పలుకరించుకొని మధురానుభూతులను నెమరవేసుకున్నారు.

సంక్షేమ బోర్డు నిధులు మళ్లించొద్దు..

కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న పటేల్

రఘునాథపాలెం, ఆగస్టు 24: సంక్షేమ బోర్డు నిధులను ఎల్ఐసీకి కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పటేల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం ఖమ్మం నగరం బల్లేపల్లిలోని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు అనేక పోరాటాలతో సాధించుకున్న బోర్డు నిధులను ఆస్వాదించడానికి అన్ని ఆటంకాలేనన్నారు. ఇప్పటికే అధికారులు, మధ్య దళారుల దోపిడీతో మీ-సేవా కేంద్రాల్లో వేలిముద్రలు పడక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇన్ని సమస్యలతో ఉన్న బోర్డును ఎల్ఐసీకి ఇవ్వడం సరికాదన్నారు. దీనిపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. సంఘం నాయకులు అశోక్, జీ వెంకటేశ్వర్లు, డీ నర్సింహారావు, రాజు, దాసు, శ్రీను, హరీశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

మామిళ్లగూడెం, ఆగస్టు 25: ఆత్మహత్యకు పాల్పడిన ఓ యువతి చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని పెంటగడ్డబజార్‌కు చెందిన గుబ్బల మౌనికశ్రీ(20) నగరంలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నది. ఇటీవల ప్రకటించిన సెమిస్టర్ ఫలితాల్లో రెండు సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురైన విద్యార్థిని ఈ నెల 16వ తేదీన పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మంలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సదరు యువతి పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతిచెందింది. తండ్రి గుబ్బల వీర వెంకట సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఖమ్మం ఒకటో పట్టణ సీఐ ఉదయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేల స్థావరంపై పోలీసులు దాడులు

కొణిజర్ల, ఆగస్టు 25: మండలంలోని గుబ్బగుర్తి సమీపంలో ఎల్లన్ననగర్ బ్రిడ్జి వద్ద కోడిపందేలు ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. కొణిజర్ల ఎస్సై జీ సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం... గుబ్బగుర్తి గ్రామ శివారులోని ఎన్నెస్పీ కాలువ పరిసర ప్రాంతాల్లో చట్ట విరుద్ధంగా కోడిపందేలు నిర్వహిస్తుండగా దాడి చేసి ఐదుగురు వ్యక్తులు, 15 మోటార్ సైకిళ్లు, 8 కోళ్లు, రూ.2 వేలు పట్టుకున్నామన్నారు.

నాగులవంచలో దొంగల సంచారం..!

చింతకాని, ఆగస్టు 25: మండలంలోని నాగులవంచ గ్రామంలో శనివారం రాత్రి పలు వీధుల్లో దొంగలు సంచరించి ఇళ్ల తాళాలు పగుల గొట్టినట్లు స్థానికులు పేర్కొన్నారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న అంబటి లచ్చయ్య ఇంటిఆవరణలోని గడపలుగును తీసుకుని పక్క వీధిలో ఉన్న బైరు నరసింహ ఇంటి తాళం పగుళగోట్టారు. ఆ సమయంలో నరసింహ కుటుంబ సభ్యులు ఎవరూ ఇంట్లో లేరు. ఎవరైనా వస్తారేమో అన్న భయంతో దొంగలు గడ్డపోలుగును అక్కడే వదిలి వెళ్లారు. అదే గ్రామంలో ప్రధాన రహదారిలో ఉన్న ఓ వెల్డింగ్ దుకాణం, బీసీ కాలనీలో ఉన్న ఓ ఇంటి తాళం పగులగోట్టినట్లు బాధితులు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఆస్థినష్టం జరిగినట్లు పోలీసులకు ఏలాంటి సమాచారం అందలేదు. ఈ విషయమై ఆదివారం చింతకాని పోలీసులు ఆయా ఇళ్ళను పరిశీలించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ వాహనం నాగులవంచ గ్రామంలో అందుబాటులో ఉంచుతామని ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 25 : నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంఏ ఎకనామిక్స్, ఇంగ్లిష్, ఎంకామ్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభంకానున్న వెబ్ ఆప్షన్స్‌లో తమ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9346443578లో సంప్రదించాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయుంటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భీమిరెడ్డి కృష్ణారెడ్డి** S/o:**భీమిరెడ్డి సేనారెడ్డి, వయస్సు:** 61సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం.6-96, కొమ్మేపల్లి గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయుంటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, పెనుబల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా టేకులపల్లి గ్రామపంచాయితీ టేకులపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా స్టేట్ హైవేకు ఆనుకొని ఉన్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం.249/ఆ, 251/ఆ1, 259/ఆ1, 257/ఆ1, 248/ఆ/2, 250/ఆ, మరియు 247/ఆ మింజమూలే, **డాక్యుమెంట్ నెం.** 916/2024, ప్లాట్ నెం. 24 దాఖలా 232 చ॥గ॥లకు సరియగు 193.979 చ॥మీ॥ గల స్థలమునకు హద్దులు: **తూర్పు :** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు (ఆస్తి కొలత 36 అడుగులు) **దక్షిణము :** ప్లాట్ నెం. 25 దాఖలా స్థలము (ఆస్తి కొలత 58 అడుగులు) **పడమర:** ప్లాట్ నెం. 27 దాఖలా స్థలము (ఆస్తి కొలత 36 అడుగులు) **ఉత్తరం :** ప్లాట్ నెం. 23 దాఖలా స్థలము (ఆస్తి కొలత 58 అడుగులు)

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

సమాజంలో అశాస్త్రీయ భావనలు తొలగించాలి

జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు

ఖమ్మం/ ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 25 : సమాజంలో పేరుకుపోయిన అశాస్త్రీయ భావనలను తొలగించేందుకు, శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు, కోశాధికారి ఆర్.వరప్రసాద్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో టి.శివన్నారాయణ, వి.సునంద, ఆర్.శ్రీరాములు అధ్యక్షతన జరిగిన జిల్లా 5వ మహాసభలో వారు మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతిఒక్కరూ అలవరచుకోవాలన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతి ఏటా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మూఢనమ్మకాలలను జేవీవీ కార్యకర్తలు నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి గా టి.శివన్నారాయణ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకుల లక్ష్మీనారాయణ, ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా తాతా రాఘవయ్య, వి.సునంద, నారాయణ, కోమటి లింగమూర్తి, ఎస్ వి రమేష్, పి.రావుకృష్ణ, జిల్లా కార్యదర్శులుగా సీహెచ్ భాస్కర్‌రెడ్డి, కె.వెంకటేష్, డాన్ బాస్కో, బి.ప్రవీణ్, రాజయ్య, వి.సుజాత ఎన్నికయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్‌గా ఏ.నాగేంద్రం, విద్యసబ్ కమిటీకి ఇ.వెంకటేశ్వర్లు, ఆరోగ్య కమిటీకి డాక్టర్ సి.భారవి, సమత కమిటీకి కె.రాములమ్మ, కల్చరల్‌కు పి.సీతారామారావు, చెకుముకికి ఎల్‌వీ రెడ్డి, మీడియా కమిటీకి నామా పురుషోత్తం, లీగల్‌కు ఎస్‌వీఆర్ పురుషోత్తపురావు కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.

వసంతరావు మృతికి పలువురి సంతాపం

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 25: సత్తుపల్లి పట్టణానికి చెందిన నరుకుళ్ల వసంతరావు (82)(పటేల్ వసంతరావు) ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, జలగం వెంకట్రావు, మాజీ మంత్రులు జలగం ప్రసాదరావు, సంభానీ చంద్రశేఖర్, నాయకుడు మట్టా దయానంద్, ఇరిగేసన్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు మృతుడికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఖమ్మం రూరల్, ఆగస్టు 25: ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫార్స్ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.30 కోట్ల చెక్కులను మండలంలోని ఏదులాపురం గ్రామంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఊరడి సుదర్శన్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలకు అందజేశారు.నాయకులు వెంకటేశ్వర్లు, నాగయ్య, బ్రహ్మం, అనీష్, నరేష్, యాదగిరి, వీరభద్రం పాల్గొన్నారు.

మారథాన్‌లో కానిస్టేబుల్ దంపతులకు గోల్డ్ మెడల్స్

మారథాన్‌లో విజయం సాధించిన కానిస్టేబుల్ దంపతులు

ఖమ్మం రూరల్, ఆగస్టు 25: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్‌లో మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ దంపతులు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఏఆర్ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న గోపి 42 కిలోమీటర్లలో, ఆతని భార్య లక్ష్మి తిరుమలయపాలెం పోలీస్‌స్టేషన్‌లో రిసప్షనిస్టుగా విధులు నిర్వహిస్తుంది. ఆమె 21 కిలోమీటర్ల రేంజ్‌లో విజయం సాధించారు. దంపతులిద్దరు విజయం సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామదేవతకు పూజలు

తీగలబంజరలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

కొణిజర్ల, ఆగస్టు 25: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని తీగలబంజర, సింగరాయపాలెం, గుండ్రాతిమడుగు, తనికెళ్ల గ్రామాల్లో గ్రామస్తులు గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలాభిషేకం, పుష్పాభిషేకం, పలురకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. డప్పువాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి మహిళలు గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన మల్లు నందిని

వైరారూరల్, ఆగస్టు 25: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలోగల పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతిదేవి విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఆవిష్కరించారు. తొలుత ఆమె గ్రామ ప్రజలతో కలిసి ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ బేషరతుగా అమలు చేయాలి

మాట్లాడుతున్న రైతుసంఘం డివిజన్ కార్యదర్శి నాగిరెడ్డి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 25: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీని బేషరతుగా అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) డివిజన్ కార్యదర్శి ఒగ్గు నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నీలం రామచంద్రయ్యభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీలు, రైతుభరోసా ఎకరానికి రెండు విడతలుగా రూ.15వేలు, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, యంత్రాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలలో తత్సారం చేస్తుందన్నారు. ఈ నెల 28న ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరుగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాగప్రసాద్, నడుకుదురు భాస్కర్, విశ్వనాథం, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిళ్లు అందజేత

చింతకాని, ఆగస్టు 25: మండలంలో నాగులవంచ గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పలువురు దివ్యాంగులకు శనివారం ట్రైసైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో చోరీ

తిరుమలాయపాలెం, ఆగస్టు 25: తిరుమలాయపాలెంలో శనివారం రాత్రి జక్కుల భద్రమ్మ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం గ్రామానికి భద్రమ్మ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు బీరువా పగులగొట్టి రూ.80వేలు విలువైన బంగారం, వెండి ఆభరణాలలను దొంగిలించి ఎత్తుకెళ్లారు. భద్రమ్మ ఖమ్మంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో స్వీపరుగా పనిచేస్తుంది. ఆమె శనివారం పని ముగించుకొని ఇంటికి వెళ్లగా బీరువ పగులకొట్టి ఉంది. బీరోవాలో ఉంచిన బంగారపు రెండు జతల దిద్దులు, రెండు బంగారపు ఉంగరాలు, 20 తులాల వెండి పట్టీలు చోరీకి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.